www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY


సంపుటి: 01 | సంచిక: 117 | హైదరాబాద్ | బుధవారం | 17-07-2025 | పేజీలు: 04 | వెల 2/-

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ భాజపా చీఫ్ లీగల్ నోటీసులు

**హైదరాబాద్ జూన్ 30(సిద్దిపేట పవర్):** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు లీగల్ నోటీసులు పంపారు. రోహిత్ వేముల ఆత్మహత్య అంశంపై భట్టి చేసిన వ్యాఖ్యల విషయంలో తన న్యాయవాది విజయకాంత్‌తో నోటీసులు పంపించారు. మూడు రోజుల్లో భట్టి బేషరతుగా క్షమాపణ చెప్పాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. లేదంటే రూ.25 కోట్ల పరువునష్టం దావా వేస్తామని.. క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని నోటీసుల్లో పేర్కొన్నారు.



# బాబు కోసం.. కొత్త మోసం!



2

బనకచర్ల ప్రాజెక్టుపై న్యాయ పోరాటం అంటూనే చర్చలకు ఆరాటం

రేవంత్‌రెడ్డి అత్యుత్సాహం.. ఢిల్లీకి పరుగులు

జీబీ లింక్‌ను కేంద్ర సంస్థలే వ్యతిరేకిస్తున్నా కాంగ్రెస్ సర్కారుకు ఎందుకీ తహతహ?

కేంద్రమంత్రి నేతృత్వంలో అనధికార అపెక్స్!

16న ఇద్దరు ముఖ్యమంత్రులతో భేటీకి నిర్ణయం

ఏపీతో చర్చలకు ఆరాటమెందుకు?: నిపుణులు

రేవంత్ తీరుపై అనుమానాలు, అభ్యంతరాలు'

ప్రోరేటా ప్రకారం వరద జలాల్లో లెక తేలాక పైన మేం కట్టుకుంటాం. కింద మీరు కట్టుకోండి. లెక తేలితే బురద ఉందా? వరద ఉందా? తేలుతుంది కదా. గోదావరి రివర్ బోర్డు ముందే మీరేం కట్టాలనుకుంటున్నరు, మేమేం కట్టాలనుకుంటున్నామో చర్చిద్దాం. మీకు పతార ఉందని పైకి వెళ్లి అనుమతులు తెచ్చుకుంటామంటే ఎలా? మోదీ మేం చెప్పింది వింటాడని పై నుంచి కిందకు వస్తారా? న్యాయపరంగానే బనకచర్లపై పోరాడుతున్నాం. మేం అందరి దగ్గరికీ వెళ్తున్నాం. వ్యూహం లేకుండానే ఇంత దూరం వచ్చామా?' .. ఇవీ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు. అంటే బనకచర్ల ప్రాజెక్టును, వక్రమార్గాన అనుమతులు సాధించేందుకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు హడావుడి చేశారు. కానీ కొన్నాళ్లకే మాట మార్చేశారు. ఏపీకంటే ముందే చర్చలంటూ ఆరాటపడుతున్నారు. చంద్రబాబుతో అనుబంధం కోసం తెలంగాణ నీటిహక్కులను పణంగా పెట్టేందుకు సిద్ధమయ్యారు.

## పథకాలు.. ఎన్నికల తాయిలాలు!.. ప్రజలను మభ్యపెట్టేపనిలో కాంగ్రెస్

ఓట్ల పథకాలు

ప్రారంభిస్తున్న ప్రభుత్వం

ఇందిరమ్మ ఇండ్లు, పావలా వడ్డీ రుణాలు, ఇప్పుడు రేషన్‌కార్డుల జారీ

తొలిసారిగా పూర్తిగా రైతుభరోసా

ఎన్నికల్లో గట్టెక్కేందుకు ఆపసోపాలు



2

## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి

ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్

**రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపాటు



2

## నేడు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం..

బనకచర్ల అజెండాపై తెలంగాణ అభ్యంతరం

పెండింగ్ ప్రాజెక్టులు సహా వివిధ అంశాలను అజెండాగా పంపిన తెలంగాణ

బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవన్న తెలంగాణ ప్రభుత్వం



2

## రాజ్ భవన్‌కు చేరిన బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్

2018 ఆర్డినెన్స్‌కు సవరణ చేస్తూ కొత్త ప్రతిపాదన

బీసీ రిజర్వేషన్‌ను 22 శాతం నుంచి 42 శాతానికి పెంపు

గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు ఆర్డినెన్స్ పంపిన ప్రభుత్వం



2

## మేం నిరక్షరాస్యులం కాదు.. మమ్మల్ని మోసం చేయలేరు!

బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ గురించి మాకు తెలుసు

నాడు స్వప్న రెడ్డితో కేసు వేయించి కొట్టి వేయించారు

ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లకు జీవో ఎందుకు ఇవ్వలేదు



2

## ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్..

మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయి

పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది : భట్టి విక్రమార్క

**హైదారాబాద్ , జూలై15( సిద్దిపేట పవర్)** తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదని ఆయన అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించవచ్చు అని ఆయన అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్

...మిగితా2లో



# నేడు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం..

- బనకచర్ల అజెండాపై తెలంగాణ అభ్యంతరం
- పెండింగ్ ప్రాజెక్టులు సహా వివిధ అంశాలను అజెండాగా పంపిన తెలంగాణ
- బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవన్న తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ , జూలై15( సిద్దిపేట పవర్)**

గోదావరిబనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ఈ అంశంపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుండి రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపు వచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే రేపటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం ఆ లేఖలో స్పష్టం చేసింది.

కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయ హోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై తెలంగాణ అభ్యంతరం తెలిపింది.

బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని ఆ లేఖలో ప్రస్తావించింది. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని పేర్కొంది.

కాగా, గోదావరిబనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డిలతో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ రేపు సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తి శాఖ ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కార్యాలయాలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తి ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఈ సమావేశం జరగనుంది. ఈ అంశంతో పాటు ఏమైనా అజెండా అంశాలు ఉంటే పంపించాలని జలశక్తి శాఖ కోరింది.




# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి

- ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్
- రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపాటు

**హైదరాబాద్ , జూలై15( సిద్దిపేట పవర్)**

రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్‌తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు.

కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

# పథకాలు.. ఎన్నికల తాయిలాలు!.. ప్రజలను మభ్యపెట్టేపనిలో కాంగ్రెస్

- ఓట్ల పథకాలు ప్రారంభిస్తున్న ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇండ్లు, పావలా వడ్డీ రుణాలు, ఇప్పడు రేషన్‌కార్డుల జారీ
- తొలిసారిగా పూర్తిగా రైతుభరోసా
- ఎన్నికల్లో గట్టెక్కేందుకు ఆపసోపాలు

**హైదరాబాద్ , జూలై15( సిద్దిపేట పవర్)**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే తంత్రాన్ని అమలు చేసే పనిలో పడింది. రెండు మూడు వారాల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అసంతృప్తితో ఉన్న ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రభుత్వం ఎన్నికల తాయిలాలు కుమ్మరిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా.. మొన్నటివరకు ఎన్నికల హామీల అమలును పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు ఒకదాని తర్వాత మరొకటి వరుసగా పథకాలను అమలుచేస్తుండటమే ఇందుకు నిదర్శనమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. పథకాలను అమలుచేయకపోతే పంచాయతీ ఎన్నికల్లో పరాభవం తప్పదనే ఆందోళన సర్కారు పెద్దల్లో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది.

**ఎన్నికల వేళ___ పట్టాలపైకి పథకాలు**


ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, తొలిసారిగా పూర్తి రైతుభరోసా___ ఇవీ కొద్దిరోజులుగా ప్రభుత్వం రాష్ట్రంలో పట్టాలపైకి ఎక్కించిన పథకాలు. వాస్తవానికి కాంగ్రెస్ సర్కారు ఈ పథకాలను ఏడాదిన్నరగా కోల్డ్‌స్టోరేజీలో పెట్టింది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలకు వెళ్తుండటంతో వాటిని బయటకు తీసి అమలుచేస్తున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు నాలుగు సీజన్లకు సంబంధించిన రైతుభరోసా ఇవ్వాల్సి ఉన్నది. ఇందులో రెండు సీజన్లకు మాత్రమే పూర్తిగా ఇచ్చిన ప్రభుత్వం మిగిలిన రెండు సీజన్లకు ఎగ్గొట్టింది. గత వానకాలం రైతుభరోసాలో రైతులకు నయా పైసా విడుదల చేయలేదు. మొన్నటి యాసంగిలో మూడు ఎకరాల వరకు మాత్రమే పంపిణీ చేసింది. అలాంటిది ఈ వానకాలం సీజన్‌కు మాత్రం తొమ్మిది రోజుల్లోనే రైతులందరికీ రైతుభరోసా జమ చేసింది. ప్రభుత్వ తీరుపై రైతులు కూడా ఆశ్చర్యపోయారు. ఇదంతా తమపై ప్రేమ కాదని, పంచాయతీ ఎన్నికల కోసమేనని రైతులు చర్చించుకుంటున్నారు.

గత వానకాలం రైతుభరోసాను ఎందుకు ఎగ్గొట్టిందని, యాసంగిలో సగమే ఎందుకు ఇచ్చిందని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఐదేండ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. ఏడాదిన్నర తర్వాత రెండు లక్షల ఇండ్లను మాత్రమే మంజూరు చేసింది. ఇది కూడా నెల క్రితమే అర్హులను ఎంపిక చేసింది. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు ఇస్తున్నట్టు ప్రభుత్వం చెప్తున్నది. కానీ, ఒక్కో గ్రూపునకు రూ.20 లక్షలు ఇస్తున్న ప్రభుత్వం ఇందులో రూ.5 లక్షలకు మాత్రమే పావలా వడ్డీని వర్తింపచేస్తున్నట్టు తెలిసింది. కానీ, ప్రభుత్వం మాత్రం మొత్తం రుణాన్ని పావలా వడ్డీకి ఇస్తున్నట్టుగా తప్పుడు ప్రచారం చేసుకుంటూ ఎన్నికల్లో లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నదనే విమర్శలొస్తున్నాయి. రేషన్‌కార్డుల విషయంలో ఏడాదిన్నరగా నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుంటూ సాగదీత ధోరణి అవలంబించింది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఆగమేఘాలపై కొత్త రేషన్ కార్డులను జారీచేసింది. ఈ పరిమాణాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికల కోసమేనని అభిప్రాయపడుతున్నారు.

# బాబు కోసం.. కొత్త మోసం!

- బనకచర్ల ప్రాజెక్టుపై న్యాయ పోరాటం అంటూనే చర్చలకు ఆరాటం
- రేవంత్‌రెడ్డి అత్యుత్సాహం.. ఢిల్లీకి పరుగులు
- జీబీ లింక్‌ను కేంద్ర సంస్థలే వ్యతిరేకిస్తున్నా కాంగ్రెస్ సర్కారుకు ఎందుకీ తహతహ?
- కేంద్రమంత్రి నేతృత్వంలో అనధికార అపెక్స్!
- 16న ఇద్దరు ముఖ్యమంత్రులతో భేటీకి నిర్ణయం
- ఏపీతో చర్చలకు ఆరాటమెందుకు?: నిపుణులు
- రేవంత్ తీరుపై అనుమానాలు, అభ్యంతరాలు'

**హైదరాబాద్ , జూలై15( సిద్దిపేట పవర్)**



కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో 16న ఢిల్లీలో ఏపీ సీఎంతో చర్చలకు ముఖ్యమంత్రి రేవంత్ సిద్ధమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు నిబంధనలకు విరుద్ధమని కేంద్ర సంస్థలు, తెలంగాణకు తీరని నష్టం తప్పదని తెలంగాణ సమాజం మొత్తుకుంటున్నా ఆయన చెవికెక్కించుకోవడం లేదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించి పీఎఫ్ఆర్ (ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు)ను ఏపీ ప్రభుత్వం కేంద్ర జల్‌శక్తిశాఖకు సమర్పించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రాజెక్టుపై అభిప్రాయాలను తెలపాలని కేంద్ర ప్రభుత్వం సీడబ్ల్యూసీ, ఎన్‌డబ్ల్యూడీఏతోపాటు, కృష్ణా, గోదావరి రివర్‌బోర్డులకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీకి, బేసిన్‌లోని అన్ని రాష్ట్రాలను కోరింది. బనకచర్ల లింక్ ప్రాజెక్టు పీఎఫ్ఆర్ రిపోర్టు కాపీని పంపింది. ఈ ప్రాజెక్టుపై అన్ని కేంద్ర సంస్థలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. గోదావరిలో మిగులు జలాలే లేవని ఎన్‌డబ్ల్యూడీఏ తేల్చిచెప్పింది.

బనకచర్ల ప్రాజెక్టును చేపడితే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యాలన్నీ మారిపోతాయని, కాబట్టి ఇందుకు అన్ని రాష్ట్రాల అనుమతి తప్పనిసరి అని, ప్రాజెక్టుకు టీఏసీని మళ్లీ తీసుకోవాల్సి ఉంటుందని సీడబ్ల్యూసీ, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) స్పష్టం చేశాయి. ప్రాజెక్టు పూర్తిగా టీఏసీ నిబంధనలకు విరుద్ధమని బేసిన్‌లోని ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణ అధికారులు కూడా పేర్కొంటున్నారు. కేంద్రానికి లేఖలు రాశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే బనకచర్ల లింక్ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై ఆలోచించగలమని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) కేంద్రానికి స్పష్టం చేసింది. ఇలా కేంద్ర సంస్థలన్నీ బనకచర్ల ప్రాజెక్టుపై ముందుకుపోవద్దని కేంద్రానికి స్పష్టంగా తెలియజేశాయి. కానీ కేంద్రం మాత్రం ఏపీ ఒత్తిడితో ప్రాజెక్టుపై ముందుకే సాగుతున్నది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే గోదావరి నుంచి 200టీఎంసీల జలాలను తరలించేందుకు సిద్ధమైనట్టు సమాచారం. డీపీఆర్‌ను సిద్ధం చేయడంతో పాటు, రెండుమూడు రోజుల్లోనే కేంద్రానికి సమర్పించనున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

తెలంగాణ, ఏపీ భేటీ.. కేంద్ర మంత్రి హామీ

ప్రాజెక్టుపై అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు తొలిదశ పర్యావరణ అనుమతుల మంజూరు కోసం దరఖాస్తు చేసింది. టీవోఆర్ (టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్) కోసం కేంద్ర అటవీ, పర్యావరణమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని రివర్ వ్యాలీ, హైడ్రోఎలక్ట్రికల్ ప్రాజెక్టు ఎక్స్‌పర్ట్ అప్రయిజల్ కమిటీకి (ఈఏసీ) ప్రతిపాదనలను సమర్పించింది. జీకే చక్రపాణి నేతృత్వంలో ఈఏసీ మాత్రం ఏపీ ప్రతిపాదనలను తిరస్కరించింది. టీవోఆర్ జారీకి నిరాకరించింది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)తో సంప్రదించి గోదావరిలో వరద నీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని, అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకుని, అవసరమైన అనుమతులను తీసుకున్న తరువాతనే టీవోఆర్ కోసం ప్రతిపాదనలను పంపించాలని ఈఏసీ తేల్చిచెప్పింది. దీంతో వెంటనే ఈ విషయంపై కేంద్రజల్‌శక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పందించారు. త్వరలోనే రెండు రాష్ట్రాలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, వివాదాన్ని పరిష్కరిస్తామని ఏపీ సీఎం బాబుకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే 16వ తేదీన తెలంగాణ, ఏపీ రాష్ట్రాల సీఎంలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారని సమాచారం.

**రేవంత్‌రెడ్డికి అమిత ఉత్సాహం**

ఒకవేళ ప్రాజెక్టు అవసరమని భావిస్తే కేంద్ర సూచన మేరకు ఏపీ సీఎం వచ్చి తెలంగాణ సీఎంతో చర్చలు జరుపుతారు. కానీ దీనికి భిన్నంగా ఏపీ సీఎం బహిరంగంగా ఎక్కడా కోరకపోయినా చర్చలు జరిపేందుకు రేవంత్ రెడ్డి ఆరాట పడుతున్నట్టు విమర్శిస్తున్నారు. పైగా పూటకో మాట.. రోజుకో లెక్క చెప్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై తానే చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తానని తొలుత రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆ తర్వాత గోదావరిలో వెయ్యి టీఎంసీలు, కృష్ణాలో 500టీఎంసీలను తెలంగాణకు రాసిస్తే సరిపోతుందని, ఆ తరువాత బనకచర్లను అంగీకరిస్తామని చెప్పారు. విమర్శలు రావడంతో ప్రాజెక్టును అడ్డుకుంటామని ఆ తరువాత ప్రకటించారు. కానీ ఇటీవల మళ్లీ రేవంత్‌రెడ్డి మాట మార్చారు.

వరద జలాల్లో లెక తేలాక, తెలంగాణ ప్రాజెక్టులు కట్టుకున్న తరువాత బురద ఉందా.. వరద ఉందో తేలుతుందని, ఎవరేం కట్టాలంటున్నారనేది గోదావరి రివర్ బోర్డు ముందే చర్చిద్దాం అంటూ రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అంతేకాదు "పతార ఉందని పైకి వెళ్లి అనుమతులు తెచ్చుకుంటామంటే ఎలా అని, మోదీ మేం చెప్పింది వింటాడని పై నుంచి కిందకు వస్తారా? అని ప్రశ్నించారు. న్యాయపరంగానే బనకచర్లపై పోరాడుతున్నామని, మేం అందరి దగ్గరికీ వెళ్తున్నామని" అంటూ సీఎం ప్రగల్భాలు పలికారు. కానీ ఇప్పుడు ప్రాజెక్టుపై ఏపీ ముందుకు పోకుండా నిలువరించడం కన్నా బాబుతో చర్చల కోసం రేవంత్‌రెడ్డి తహతహలాడుతున్నారు. తాజాగా కేంద్రమంత్రి నేతృత్వంలో 16న ఢిల్లీలో నిర్వహించనున్న సమావేశంలో బాబుతో భేటీ అయ్యేందుకు రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి వివాదాలపై సమావేశంలో చర్చ ఉంటుందని పైకి చెబుతున్నా, బనకచర్ల కోసమేనని నీటిపారుదలశాఖ అధికారులే వెల్లడిస్తున్నారు.

**16న ఢిల్లీలో అనధికార అపెక్స్**

ఏపీ పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారానికి అత్యున్నతస్థాయిలో ఏర్పాటయిందే అపెక్స్ కౌన్సిల్. ఇందులో కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి కౌన్సిల్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉంటారు. 2016లో మొదటిసారిగా, 2020లో రెండో సమావేశం కొనసాగింది. జలవివాదాలకు సంబంధించిన అంశాలపై రివర్‌బోర్డుల్లో చర్చించిన అనంతరం, అక్కడ ఏకాభిప్రాయం కుదరకపోతే సదరు బోర్డులు అపెక్స్ కౌన్సిల్‌కు రిఫర్ చేస్తాయి. అప్పుడు కేంద్రం ఇరు రాష్ట్రాలను సంప్రదించి ఏజెండా అంశాలను కోరి, ఆ తరువాత అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఖరారు చేస్తుంది. కానీ తాజాగా అలాంటిదేమీ లేకుండానే కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేరుగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో హడావుడిగా ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వాస్తవంగా ఏపీ సీఎం చంద్రాబాబు నాయుడు పోలవరం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి అంశాలపై చర్చించేందుకు ఈ నెల 14న ఢిల్లీ వెళ్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్గాలు వెల్లడించాయి. 16వరకు అక్కడే ఉండనున్నారని తెలిపాయి. అయితే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 14వ తేదీ కాకుండా మరోతేదీన సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రజల్‌శక్తిశాఖ మంత్రిని కోరారు. దీంతో 16న తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

**రేవంత్ సర్కార్ కవరింగ్..**

కేంద్రజలశక్తిశాఖ సమావేశంలో చర్చించే అంశాలపై సీఎంవో ముందుగానే ఒక నోట్‌ను విడుదల చేసింది. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రానికి న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని ఆ మేరకు వెల్లడించారు. కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. 16వ తేదీన ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబడుతామని వెల్లడించారు. కానీ బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామని, ఏపీని నిలదీస్తామని మాత్రం అందులో ఎక్కడా పేర్కొనకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# రాజ్ భవన్‌కు చేరిన బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్

- 2018 ఆర్డినెన్స్‌కు సవరణ చేస్తూ కొత్త ప్రతిపాదన
- బీసీ రిజర్వేషన్‌ను 22 శాతం నుంచి 42 శాతానికి పెంపు
- గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు ఆర్డినెన్స్ పంపిన ప్రభుత్వం

**హైదరాబాద్ , జూలై15( సిద్దిపేట పవర్)**



బీసీలకు ఉద్యోగాలు, విద్యా అవకాశాల్లో రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 2018లో చేసిన బీసీ రిజర్వేషన్ బిల్లులో సవరణ చేస్తూ తాజా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం రాజ్‌భవన్‌కు పంపింది.

2018లో అప్పటి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 32 శాతం నుంచి తగ్గించి 22 శాతానికి పరిమితం చేస్తూ ఆర్డినెన్స్‌ను అమలులోకి తీసుకువచ్చింది. ఈ తగ్గింపు తీరుపై అప్పట్లోనే పలువురు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. తక్కువ రిజర్వేషన్‌తో బీసీలకు నష్టం జరుగుతోందన్న అభిప్రాయం విస్తృతంగా వ్యక్తమైంది.

ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని తిరస్కరిస్తూ బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే విధంగా ఆర్డినెన్స్‌ను రూపొందించింది. దీనివల్ల బీసీలకు ఉద్యోగాల్లో, విద్యాసంస్థల ప్రవేశాల్లో మరింత అవకాశాలు లభించనున్నాయి. తాజా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభిస్తే, ఇది తక్షణమే అమలులోకి రానుంది.

బీసీ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. రాజకీయంగా బీసీ వర్గానికి అండగా నిలవాలన్న ఉద్దేశంతోనే రిజర్వేషన్ పెంపు చర్యకు శ్రీకారం చుట్టినట్టు విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఘనంగా లంబాడీల ఆరాధ్యదైవం శీతల పండుగా

**ఆలూర్,జూలై 15 (సిద్దిపేట పవర్):**

ప్రజలందరూ చల్లగా ఉండాలని వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని లంబాడీలు శీతల పండుగను ఘనంగా నిర్వహిస్తామని మాక్లూర్ మండల మాజీ జడ్పిటిసి లతా పిర్ సింగ్ అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం కల్లేడి తండా లో మంగళవారం ఈ వేడుక ఘనంగా జరిగింది. లతా పీర్ సింగ్ మాట్లాడుతూ లంబాడీల ఆరాధ్య దైవం శీతల పండుగ సందర్భంగా తల్లి పూజా కార్యక్రమం చేయడం జరిగింది. వర్షాలు బాగా కురిసి పాడి పంటలు బాగా పండాలని ప్రజలందరూ చల్లగా ఉండాలని తల్లిని కోరుకున్నాము.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,లంబాడీలు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్..

మొదటిపేజీ తరువాయి

పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.


ప్రభుత్వం పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దామని, సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు భట్టి విక్రమార్క. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీకీ వందేళ్ల పైగా అనుభవం ఉందని, హైదరాబాద్ నగరం ఒక వర్తక నగరం నుంచి ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ FCCI ముందు నడిచిందన్నారు భట్టి విక్రమార్క.



# మేం నిరక్షరాస్యులం కాదు.. మమ్మల్ని మోసం చేయలేరు!

- బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ గురించి మాకు తెలుసు
- నాడు స్వప్న రెడ్డితో కేసు వేయించి కొట్టి వేయించారు
- ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లకు జీవో ఎందుకు ఇవ్వలేదు

**హైదరాబాద్ , జూలై15( సిద్దిపేట పవర్)**



తాము నిరక్షరాస్యులం ఏమీ కాదని.. బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ గురించి తెలుసు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పక్క రాష్ట్రాల్లో రిజర్వేషన్లను న్యాయస్థానాలు కొట్టి వేసాయని, తమ్మల్ని మోసం చేయాలని చూస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల కోసం అవసరం అయితే కర్నాటక వెళ్లి సీఎం సిద్ధ రామయ్యతో చర్చిస్తాం అని పేర్కొన్నారు. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లు జరుగుతున్నాయని.. మరి వాటికి బీసీ రిజర్వేషన్ల జీవో ఎందుకు ఇవ్వలేదని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ.. ఈ నెల 10న రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. బీసీ డెడికేటెడ్ కమిషన్ బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసే పనిలో పడింది.

'కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ఒక బీసీ ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యతో చెప్పించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అప్పుడు కాంగ్రెస్ నేతలు పెద్ద నాయకులతో చెప్పించారు. బీసీ రిజర్వేషన్ల కోసం అవసరం అయితే కర్నాటక వెళ్లి సిద్ధ రామయ్యతో చర్చిస్తాం. నాడు 33 శాతం రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తే.. స్వప్న రెడ్డితో కేసు వేయించి కొట్టి వేయించారు. మేము నిరక్షరాస్యులం కాదు.. బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ గురించి తెలుసు. పక్క రాష్ట్రాల్లో రిజర్వేషన్లను న్యాయస్థానాలు కొట్టివేశాయి. మమ్మల్ని మోసం చేయాలని చూస్తే ఖబడ్దార్. మీ మాటలతో పిచ్చి వాల్లను, హౌలా గాళ్లను చేయకండి. కేబినెట్ లో యాదవ్, గొల్ల కురుమలకు స్థానం లేదు. ఒక జీవోతో రిజర్వేషన్లు ఇస్తామనడం మోసం. అలా ఒక జీవోతో రిజర్వేషన్లు వచ్చేది ఉంటే ఇన్ని ఉద్యమాలు, గొడవలు ఎందుకు అవుతున్నాయి. 42 శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత కల్పించకుంటే మిమ్మల్ని రాజకీయంగా భూస్థాపితం చేస్తాం. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లు జరుగుతున్నాయి. వాటికి బీసీ రిజర్వేషన్ల జీవో ఎందుకు ఇవ్వలేదు' అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.



# కాశీ విశ్వనాథ ఆలయాభివృద్ధికి పూర్వ వైభవం తీసుకు వస్తాం

**ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ ఆకుల దేవేందర్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 15** ప్రతినిధి కాశీ విశ్వనాథ స్వామి ఆలయ అభివృద్ధికి దుబ్బాక కాశీ విశ్వనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కి పూర్వ వైభవం తీసుకు వస్తాం అని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ ఆకుల దేవేందర్ అన్నారు. మంగళవారం ఆలయ అభివృద్ధి కమిటీ , దుబ్బాక కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం పూర్వ వైభవం తీసుకురావడం కోసం ప్రజలు అందరూ కంకణ బద్ధులై ముందుండాలని కోరనైనది .ఈ కార్యక్రమంలో దుబ్బాక కుల సంఘ సభ్యులు , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టిన సర్కార్

- ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ 10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం
- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భ్రష్టు పట్టిన వైద్యరంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగానే గ్రామీణ వైద్యానికి పెద్దపీట వేస్తూ నిధులు వెచ్చిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మాతాశిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య ఆరోగ్యశిబిరం ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతుండగా, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పేదల వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుండగా, రోగి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ముందుగా ఎల్ఓసిలు సైతం మంజూరి చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా సొంతంగా డబ్బులు వెచ్చించి వైద్య సేవలు పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తుండగా, ఇప్పటి వరకు సిద్దిపేట జిల్లాలో రూ 900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందించినట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో మరమ్మత్తులు, ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, స్థానిక ఆసుపత్రిలో ఏ అవసరం ఉన్నా పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం మహిళలు కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చక్కటి సేవలు అందుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్, వాసుదేవ్ నాయకులు మునగారి రాజు, నక్క రాములు గౌడ్, సమీర్ జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, గుండు లక్ష్మణ్, గుంటుకు శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీ సీ ల ధర్నాకు హాజరైన చేర్యాల నాయకులు

**బి.ఆర్.ఎస్ నాలుగు మండలాల యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య ఆధ్వర్యంలో హాజరు**

**చేర్యాల, జూలై 15 (సిద్దిపేట పవర్)**

బీ సీ లకు 42% రిజర్వేషన్ లకు చట్టబద్ధత కల్పించాలని ఈరోజు హైదరాబాద్ లో జరిగిన సభకు చేర్యాల మండల బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా బీ సీ నాయకులు శివగారి అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీ సీ ల పై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రిజర్వేషన్ లను పకడ్బందీ గా అమలు చేయాలి అని డిమాండ్ చేశారు... కార్యక్రమంలో పాక బాలయ్య, రాచకొండ శ్రీనివాస్, ఒగ్గు శ్రీశైలం పచ్చిమట్ల బాచి, కామల్ల అనిల్, మాచర్ల బాబు, శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు




# ఎంపీడీఓ దగ్గర ఆపారు... కానీ కలెక్టర్ దగ్గర గెలిచారు

**ఫలించిన జనగామ ఎమ్మెల్యే పల్లా కృషి**

**చేర్యాల, జూలై 15 (సిద్దిపేట పవర్)**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తరపున ఎమ్మెల్యే కోటా కింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను నిన్న ఎంపీడీఓ ఆఫీసు లో తీసుకుందాం అనుకున్న లబ్ధిదారులకు నిరాశ ఎదురైంది. అయినా కూడా బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి నిన్న వారు ఎంపీడీఓ ఆఫీసు దగ్గర నిరసన కి దిగారు. అధికారుల ద్వారా వెంటనే విషయం తెలుసుకున్న కలెక్టర్ హైమావతి మంగళవారం పంపిణీ చేస్తామని చెప్పక ఆందోళన విరమించారు. ఈరోజు నాలుగు మండలాల కు చెందిన 437 మంది లబ్దిదారులకు ఈరోజు కలెక్టర్ చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీ లను అందించారు...ఈ సందర్భంగా లబ్దిదారులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూళిమిట్ట మండలాలకు చెందిన లబ్ధిదారులు, బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..





# మహిళా ఆరోగ్యం_ ప్రగతికి సోపానం

- డిస్ట్రిక్ట్ హాస్పిటల్ గజ్వేల్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ
- మండల ఏపీఎం దుర్గయ్య

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** గజ్వేల్ ప్రభుత్వహాస్పిటల్ నందు ఇందిరామహిళాశక్తిసంబరాలలో భాగంగాగజ్వేల్ మండల మహిళాసమైక్య ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిద్దిపేట వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో మహిళా శిశు ఆరోగ్య కేంద్రం గజ్వేల్ ఎం.సి.హె చ్ నందు వివో పాలకవర్గ సభ్యులకు భ్యులకు వీ ఓ ,ఓబీ మహిళా వివోఏ లు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఉన్నతి_ప్రగతికి సోపానం మహిళలు మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇంటిల్లిపాది ఆరోగ్యంగా ఉంటారని ముఖ్యంగా మహిళలు హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటుందని త్వరగా అలసట వస్తుందని ఆకు కూరలు పండ్లు పాలు గుడ్లు ప్రతిరోజు తినాలని ఆరోగ్య పట్ల శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఒకవేళ అనారోగ్యం వచ్చినట్లయితే త్వరగా హాస్పిటల్ లో వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 52 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారని మహిళ లందరికీ రక్త పరీక్షలు చేసి సలహాలు సూచనలు మందులను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్. కే. రవీందర్ రెడ్డి ,సి హెచ్ ఓ.బి .శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ సందర్శించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలోగైనకాలజిస్ట్ డాక్టర్ మంజుల డాక్టర్ సంధ్య డాక్టర్ సౌమ్య నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ హెడ్ నర్స్ నిర్మల నర్సింగ్ ఆఫీసర్ మహేశ్వరి ల్యాబ్ టెక్నీషియన్లు రాము ప్రవీణ్ అయోధ్య రామ, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ ఆశా కార్యకర్తలు సుజాత నవిత స్వప్న కవిత ఏపీఎం దుర్గాప్రసాద్ సీసీలు నాగరాజు కృష్ణ లీల శ్రీనివాస్ నిర్మల కుమారస్వామి పుష్పలత స్వామి జ్యోతి నవీన్ డ్వాక్రా మహిళా తదితరులు పాల్గొన్నారు.



# వరి నారుతో అభిమానం చాటుకున్న రైతు...

- మగ్దుంపూర్ గ్రామానికి చెందిన రైతు చిట్యాల సురేశ్
- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు
- నంగునూరు మండలం మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డిపై తనకున్న అభిమానాన్ని చాటేందుకు వినూత్న పద్ధతి

**నంగునూరు మండలం జులై 15 (సిద్దిపేట పవర్)**

రాజకీయ నాయకుల పై అభిమానాన్ని చాటుకోవడం సహజం. కొందరు తమ అభిమానాన్ని వినూత్న రీతిలో ప్రదర్శిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన రైతు చిట్యాల సురేశ్ మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు, నంగునూరు మండలం మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డిపై తనకున్న అభిమానాన్ని చాటేందుకు వినూత్న పద్ధతి ఎంచుకున్నాడు. ఆ రైతు తన వరి పొలంలో వరి నాట్లు వేసే పద్ధతిలో ఒక మడిలో "టీహెచ్ఆర్" "జేఎస్ఆర్" ఆంగ్ల అక్షరాలతో నాట్లు వేయడం విశేషంగా మారింది. సాధారణంగా ఫ్లెక్సీలు బ్యానర్లు కటౌట్లు పెట్టి అభిమాని చాటుకుంటారు. ఈ రైతు ప్రకృతిని వ్యవసాయాన్ని వేదికగా చేసుకుని తన అభిమానం వ్యక్తం చేయడం ఆకట్టుకుంటోంది. సాగునీటి ప్రాజెక్టు అయిన కాళేశ్వరం నిర్మించేందుకు మాజీ మంత్రి హరీష్ రావు ఎంతో కష్టపడ్డారని సురేశ్ ఈ సందర్భంగా తెలిపారు. రంగనాయక సాగర్ ద్వారా తమ గ్రామాలకు గోదావరి జలాలు వచ్చి చెరువుల కుంటలు నిండాయని చెప్పారు. ఆ నీటితో వ్యవసాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గోదావరి జలాల ద్వారా సాగు నీరు అందిన ఆనందంలో తన అభిమానాన్ని చాటుకున్నానని రైతు చిట్యాల సురేశ్ తెలిపాడు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బీ ఆర్ యస్ నాయకులు మార్కంటి కనకయ్య

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ 3వార్డుకు చెందిన అరునోజీ రామస్వామి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి లక్ష్మి పౌండేషన్ చైర్మన్ బీఆర్ యస్ సీనియర్ నాయకులు మర్కంటి కనకయ్య ముదిరాజ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట 3వ వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, ఆత్మ కమిటీ మాజీ అధ్యక్షులు ఎలా వెంకటేష్, బి ఆర్ యస్ నాయకులు ఎలా శ్రీనివాస్ యూత్ బి ఆర్ యస్ నాయకులు కాటు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలు కుటుంబానికి రూ. 5000/వేల ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు నక్క రాములు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

గజ్వేల్ మున్సిపల్ 7వ వార్డు. ర్యాకాము యాదమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నక్క రాములు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యంతో ఉండాలని అన్నారు. మృతురాలు కుటుంబానికి ఏళ్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. మృతురాలు కుటుంబానికి రూ. 5000 / వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.



# వర్షా ల కోసం హనుమంతుడికి జలాభిషేకం

**నంగునూరు, జులై 15 (సిద్దిపేట పవర్)**

వర్షాలు సమృద్ధిగా పడాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామ యువకులు హనుమాన్ ఆలయంలో హనుమంతుడి విగ్రహానికి జలాభిషేకం మంగళవారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీమంతుల లక్ష్మయ్య వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త భగత్,అచ్చిన హరి కిషన్,బట్ట కరుణాకర్, బొల్లు పర్శ రాములు, కొలుపుల రమేశ్, బర్మ రాజు,గంగరబోయిన రాకేశ్, జాప హరికృష్ణ, బర్మ శేఖర్, శ్రీమంతుల రాజలింగం పాల్గొన్నారు.



# దుబ్బాక జర్నలిస్టుకు పెద్ద గుండవెల్లి రేణుకాదేవి ఆలయ కమిటీ చైర్మన్ సన్మానం

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 14**

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో న్యూస్ లైన్ తెలంగాణంపత్రిక లో ఎప్పుడు తప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ అందిస్తున్న జర్నలిస్టు ఆస.రాజు రేణుకా దేవి ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు దుబ్బాక నియోజకవర్గం లో నిరంతరం ఎప్పటికప్పుడు నూతన సమాచారాన్ని అందిస్తున్న పత్రికా రిపోర్టర్ఆస రాజును పెద్ద గుండవెల్లి రేణుక దేవి ఆలయ కమిటీ సన్మానం చేశారు. దుబ్బాక ప్రింట్ మీడియా రిపోర్టర్ ఆసరాజును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.





## శాంతి భద్రతల పై ప్రజలకు అవగాహన

- మారక ద్రవ్యాల పట్ల ప్రజల్లో హవగహన
- స్థానిక ఎన్నికల దృశ్య ప్రజలు చైతన్యంగా ఉండాలి

**నంగునూరు, జూలై 15 (సిద్దిపేట పవర్)** నంగునూరు మండలం రాజగోపాల్పేట గ్రామ నికి వెళ్లి ఎస్సై వివేక్ మరియు పోలీస్ సిబ్బంది గంజాయి, డ్రగ్స్ జూదం, ఆన్లైన్ గేమింగ్, సైబర్ క్రైమ్, లోన్ యాప్స్ మొదలగు వాటి పై హవాగన కార్యక్రమన్నీ నిర్వహించారు వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్ల దృష్ట్యా శాంతిభద్రతలపై మాట్లాడి ప్రజలకు హవగహన కలిగించడం జరిగింది



## ఘనంగా మండల ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

**అందరికీ ధన్యవాదాలు తెలిపిన కోతి దాసు**

**చేర్యాల, జూలై 15 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోతి దాసు జన్మదిన వేడుకలు చేర్యాల లో ఘనంగా జరిగాయి..చేర్యాల మండల బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరిపారు..ఈ సందర్భంగా కోతి దాసు మాట్లాడుతూ నేను పొద్దునే మా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అని నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు..వేడుకలలో మాజీ ఎంపీపీ కరుణాకర్, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, మండల నాయకులు లక్ష్మణ్, బిక్షపతి, సాగర్, రాము, రాజేష్, సోషల్ మీడియా అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్ ఐ కృష్ణా రెడ్డి ని జగదేవపూర్ ముదిరాజ్ సంఘం శాలువాతో ఘనంగా సన్మానం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై కృష్ణారెడ్డిని మంగళవారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపారు.మండల వ్యాప్తంగా అధిక మెజార్టీ గల ముదిరాజ్ సంఘం నుండి శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మా సహకారం ఎల్లప్పుడు ఉంటుందని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, యూత్ మండల అధ్యక్షుడు సురేష్‌లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల ముఖ్య సలహాదారుడు రిపోర్టర్ బలరాం యూత్ మండల ప్రధాన కార్యదర్శిలు బాలకిషన్ పరమేశ్వర్ మాజీ సర్పంచ్ లు బిక్షపతి రవి కొంపెల్లి కృష్ణ ముత్యం వివిధ గ్రామాల అధ్యక్షులు బాలయ్య నరేష్ బాలరాజు ఎల్లేష్ రామచంద్రం పెద్దిరాజు గణేష్ శ్రీకాంత్ మహేష్ వినోద్ యాదగిరి ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి బెంగుళూరు వెళ్లనున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట పవర్, సిద్దిపేట బ్యూరో:**
బెంగుళూరు లో నేటి నుంచి 2 రోజుల పాటు ఏఐసీసీ బిసి సలహా మండలి సమావేశాలు జరుగనున్నాయి.తెలంగాణ లో అమలు చేసిన బిసి కుల గణన, 42 శాతం బిసి రిజర్వేషన్లు అంశాలపై సభలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రి పొన్నం ప్రభాకర్ లు మాట్లాడనున్నారు.





# "హ్యాపీ లైఫ్" పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో:**

ఎన్ని సంపదలు ఉన్నా జీవితంలో సంతోషం లేకపోతే ఆ జీవితం.పరిపూర్ణం కాదని.."తెలంగాణాల రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత టి. వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత. జర్నలిస్ట్ విజయార్కె కలిసి రాసిన వ్యక్తిత్వ వికాస రచన "హ్యాపీ లైఫ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి పుస్తకాల అవసరం ఉందని, ఈ పుస్తకం జీవితంలో సంతోషాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు.సమాజానికి అవసరమయ్యే " హ్యాపీ లైఫ్ " పుస్తకాన్ని రాసిన రచయితలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు.పుస్తక రచయితల్లో ఒకరైన వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ'" ఆరు నెలల పాటు శ్రమించి, సంతోషకరమైన జీవితానికి ఉపయోగపడే ఎన్నో అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచాం జీవితంలో కోల్పోతున్న సంతోషాన్ని మీకు ఈ పుస్తకం పరిచయం చేస్తుంది అన్నారు.రచయిత విజయార్కె మాట్లాడుతూ సంతోషం లేని జీవితం, ఆత్మ లేని దేహం లాంటిది.. సంతోషాన్ని మించిన సంతృప్తి లేదు.అలాంటి సంతోషకరమైన జీవితాన్ని మీకు ఈ పుస్తకం ద్వారా అందించే ప్రయత్నం చేశామని అన్నారు.





## మచ్చలేని మహారాజు అత్తిలి అనంత్ రెడ్డి



- ఎన్ని ఎదుదుడుకులు వచ్చిన బిజెపి జండా వద్దని నాయకుడు అత్తిలి అనంతరెడ్డి.
- కార్యకర్తలే నా బలం అంటున్న అత్తిలి అనంతరెడ్డి.
- చేవెళ్ల ప్రాంత ప్రజలు నా బలం నా బలగం.
- ఓబిసి మండల్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ (మెట్టు).

**చేవెళ్ల,జూలై 15,(సిద్దిపేట పవర్):** చేవెళ్ల మండలం బిజెపి అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం నాడు రాత్రి 12 గంటలకి బిజెపి కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన చేవెళ్ల బీజేపీ కార్యకర్తలు. చేవెళ్ల నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి కి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. చేవెళ్ల ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు అత్తిలి అనంతరెడ్డి. బిజెపి పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడి, ఎంతో మదితో పోరాటం చేసి అధికార పార్టీతో కేసులతో ఎన్నో ఎదురుదెబ్బలు తలిగిన బిజెపి జెండా విడివని నాయకుడు అత్తిలి అనంతరెడ్డి. ఇలాంటి నాయకుడు చేవెళ్ల ప్రాంత ప్రజలకు దొరకడం వాళ్ళు చేసుకున్న అదృష్టం. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో అంబేద్కర్ ఆశయాలతో బిజెపి పార్టీని చేవెళ్ల మండలంలో కానీ చేవెళ్ల నియోజకవర్గ ప్రాంతంలో మొత్తం అత్తిలి అనంతరెడ్డి బిజెపి పార్టీని ఎంతో బలపై చేసిన వ్యక్తి కార్యకర్తల కృషి కూడా అందులో భాగం. మంగళవారం నాడు అత్తిలి అనంతరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కార్యకర్తలు ఆయనను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రంగారెడ్డి జిల్లా దళిత మూర్చ ప్రధాన కార్యదర్శి ఎర్రబల్లి అశోక్, ప్రకాష్, వట్టి గణేష్, ప్రవీణ్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.




**ఓబిసి మండల్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ (మెట్టు)**

ఈరోజు అత్తిలి అనంతరెడ్డి అన్న జన్మదిన సందర్భంగా ఈరోజు ఉదయం 12 గంటలకి కేక్ కట్ చేసి అన్నకు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. బిజెపి పార్టీ కోసం అన్న ఎంతో కష్టపడిన నాయకుడు అన్నతో పాటు మేము ఎలకలము ఉంటామని ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నాము. ఇలాంటి నాయకుడు మాకు దొరకడం మా అదృష్టం. పేదల కష్టాలను, కన్నీరును, అనుభవించిన వ్యక్తి అత్తిలి అనంతరెడ్డి అన్న, బిజెపి పార్టీ బతికినంత కాలం మేము బిజెపి పార్టీలోనే నిలుస్తాం పేదల బలుగు బలహీన వర్గాల కోసం పోరాడుతూనే ఉంటాం.

## మలిదశ ఉద్యమకారులను సన్మానించిన... విజయ్

**సిద్దిపేట పవర్ కొండపాక జులై 15:**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివార్సిటీ ని కేంద్రంగా చేసుకొని ఉద్యమాన్ని నడిపిస్తూ దానికి నాయకత్వం వహించిన దరువు ఎల్లన్న ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు విజయకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పర్యాటక, భాషా సాంస్కృతిక సలహాదారులుగా నియమించిన సందర్భంగా మంగళవారం విజయకుమార్ హైదరాబాద్ లో ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉద్యమకారునికి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు విజకుమార్ పేర్కొన్నారు. మరొక్క తెలంగాణ విద్యార్ధి ఉద్యమ నాయకుడు ఉస్మానియా యూనివర్సిటీ నేత దుర్గం భాస్కర్ కి టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడినందున ఆయనను శాలువాతో సన్మానించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మం , మండల సీనియర్ నాయకులు బ్రహ్మము మరియు నాగరాజులు పాల్గొన్నారు.



## సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉంది : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**వికారాబాద్ జులై 15(సిద్దిపేట పవర్):** సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉందని, మీడియా పక్షపాతం లేకుండా వాస్తవాలను బయటకు తీసుకురావాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ... ప్రతికూల వార్తలతోనే కాకుండా సానుకూల వార్తలతో కూడా సమాజంలో మార్పు తీసుకురావొచ్చన్నారు. రాజకీయాలను రాజకీయ నాయకులే మాట్లాతారు కాబట్టి మీడియా ప్రతినిధులు తమ వ్యక్తిత్వాన్ని కాకుండా ప్రజల అభిప్రాయాలను, వాస్తవాలను బయటకు తీసుకురావాలని ఆయన తెలిపారు. దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, భారత ప్రభుత్వం ఈ దేశాభివృద్ధి తో పాటు తెలంగాణను కూడా అభివృద్ధి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా కృషి చేయాలని దీని వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా పాత్ర ఉండాలన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే విధంగా వార్తల ద్వారా సహాయపడేందుకు మీడియా పాత్ర పోషించాలని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మీడియా వర్క్ షాప్ కి అసిస్టెంట్ కలెక్టర్ హర్షీ చౌదరి, పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ మానస క్రిష్ణ కాంత్, పీఐబి ఏడీజీ శృతి పాటిల్, ఎం అండ్ సిఓ శివచరన్, సిడిఏసీ ప్రాజెక్టు మేనేజర్ జగదీష్ బాబు, ఎస్బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లు విద్యాధర్, శ్రీహరి, వికారాబాద్ జిల్లా మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.

- తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం.
- వనపర్తి జిల్లాకు 5350 కొత్త రేషన్ కార్డులు మంజూరు.
- జిల్లాలో మహిళలకు రెండు మెగా వాట్ ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు.
- జిల్లాలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఐదు కోట్లు మంజూరు.
- మహిళా శక్తి సంబరాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి,జూలై 15(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా రూరల్ డెవలప్మెంట్ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. స్వయం సహాయక సంఘం మహిళలకు ఇకనుండి 10 లక్షల రుణంతో పాటు ప్రమాద భీమా చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 5350 రేషన్ కార్డులు నిరుపేదల కోసం మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అందుకు అనుగుణంగా వనపర్తి జిల్లాలో రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ లను మంజూరు చేయడం జరుగుతుందని, అలాగే ఆరు ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకే ఇవ్వడంతో ఒక్కో బస్సు ద్వారా నెలకు 69 వేల అద్దె ఆదాయం సమకూరుతుందన్నారు. జిల్లాలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఐదు కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు 50 వేల ఏకరూప దుస్తులను మహిళా సంఘ సభ్యుల ద్వారా అని కుట్టించడం జరిగిందన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా శక్తి క్యాంటీన్లు మహిళలకు ఇష్టమైన రంగాల్లో వ్యాపారం చేసుకునేందుకు బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అనంతరం ప్రతి మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు ఘన సన్మానం చేశారు. అనంతరం వడ్డీ లేని బ్యాంకు రుణం 29.28 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, డిఆర్డిఓ ఉమాదేవి,మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, ధనలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.